అంగన్‌వాడీ టీచర్ల భిక్షాటన

కల్వకుర్తిరూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరతూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు పట్టణంలో భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో జానకమ్మ, జయమ్మ, మహాలక్ష్మి, శోభ, సుజాత తదితరులు పాల్గొన్నారు.
పెద్దకొత్తపల్లి: పట్టణంలోని బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ నిజాంఅలీకి వినతిపత్రం ఇచ్చారు.
పెంట్లవెల్లి: మండల కేంద్రమైన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు భిక్షాటన చేశారు.
తాడూరు: మండల పరిషత్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.
వెల్దండ: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. భిక్షాటన చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.


కల్వకుర్తిలో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

తెలకపల్లి: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు కాంగ్రెస్ నాయకుడు కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.


పెంట్లవెల్లిలో


తాడూరులో..


వెల్దండలో

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



మన్ననూర్: గ్రామంలోని వివిధ కాలనీలలోని వినాయక మండపాలలో ఏర్పాటు చేసిన గణనాథులకు శుక్రవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు సంబు శోభ, జయమ్మ, ప్రభావ, వెంకటరమణ, తమ్మ, సరస్వతి నర్సింహులు, శేఖర్, శివశంకర్, భాస్కర్, గంగాజీ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ రూ.2.40 లక్షలు



తాడూరు: మండలంలోని యత్మాతాపూర్‌లో శుక్రవారం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.2.41లక్షలకు గ్రామానికి చెందిన పుట్ట రాజేందర్‌రెడ్డి వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. సర్పంచ్ కురుమయ్య, యూత్ క్లబ్ యువజన సంఘం సభ్యులు ఆయనకు లడ్డూను అందజేశారు.

తుర్కపల్లిలో వైద్య శిబిరం

మన్ననూర్: అమ్రాబాద్ మండలం తుర్కపల్లిలో మన్ననూర్ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సర్పంచ్ కాశమ్మ ప్రారంభించారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులతో బాధపడుతున్న 158 మంది గ్రామస్తులకు డాక్టర్ జాన్సన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఔషధాలు పంపిణీ చేశారు. పరీక్షలు చేయించుకున్న వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టు గోవింద్, సులోచన, ప్రసన్న, సునీత, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

3న ప్రభుత్వ ఆస్పత్రిలో..

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అక్టోబర్ 3న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆఫ్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొర ఉన్న వారిని గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని పేర్కొన్నారు. ఆధార్, ఓటరు, రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని తీసుకురావాలని వివరించారు. వివరాలకు సెల్: 9440454284, 8106333324 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఘనంగా మిలాదున్నబీ భారీ ర్యాలీ

కందనూలు: మహ్మద్ ప్రవక్త జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జామియా మసీద్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీధుల ముస్లింలు ర్యాలీగా వెళ్లారు. జామియా మసీద్ ఎదుట పట్టణ ముస్లిం స్వర్ణకారుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బిజినేపల్లి: మండల కేంద్రానికి చెందిన సీ కోటయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎంపీటీసీ బాలస్వామి, గ్రామస్తులు జాఫర్, రిజ్వాన్, రాములు, అంజి ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల: మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ గంజి యాదయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతిచెందాడు. విషయ తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ శుక్రవారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధితకుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల అధ్యక్షుడు అనంతరెడ్డి ఉన్నారు.

రికార్డుల పరిశీలన

చారకొండ: మండలంలోని తుర్కలపల్లిలో పల్లె ప్రగతి పనులు, క్రీడాప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, అభివృద్ధి పనులను శుక్రవారం ఎంపీఓ వెంకటేష్‌తో కలిసి ఎంపీడీఓ జయసుధ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులు పరిశీలించారు. ఎప్పటికప్పుడు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు.

కొనసాగుతున్న ఆశావర్కర్ల సమ్మె

జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఆశావర్కర్ల సమ్మె శుక్రవారం కొనసాగింది. ఆయా మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. పలు పార్టీల నాయకులు, సీఐటీయూ, సీపీఎం నాయకులు మద్దతు ప్రకటించారు. తెలకపల్లిలో కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.

–సాక్షి, నెట్‌వర్క్

సమస్యల పరిష్కారం కోసం సత్యాగ్రహ దీక్ష

మన్ననూర్: ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సత్యగ్రహం దీక్ష చేపడుతునట్లు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా బాధ్యుడు నారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను జాతీయం చేసి పాలమూరు కరువు, వలసలు నివారణ చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును సీఎం కేసీఆర్ మూడేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా నెరవేరలేదన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా పాలకులు ఏ చేస్తున్నారని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2, 3వ తేదీల్లో 30 గంటల పాటు సత్యాగ్రహం దీక్షా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో విద్యావంతులు, మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన రాజశ్యామల యాగం



కొల్లాపూర్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన రాజశ్యామల యాగం శుక్రవారం పూర్ణాహుతితో ముగిసింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. హోమ గుండంలో దేవతామూర్తులకు పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కాంక్షిస్తూ యాగం నిర్వహించినట్లు వివరించారు. నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, కద్దాల కృష్ణ, రోజారమణి, భరత్‌చంద్ర, సాయికృష్ణగౌడ్, కాశీపురం మహేష్, పదర భీమేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన



కందనూలు: కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యమని యూత్ కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ సురభి నివేది, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాడిదేల రాము అధ్యక్షతన గడప గడపకు అభయ హస్తం కార్యక్రమంపై నిర్వహించిన సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. విజయభేరి సభలో పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన గ్యారెంటీ స్కీంలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గడపగడపకు అభయహస్తం కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వివేక్, ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ దుర్గస్తపతి పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం



కొల్లాపూర్: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్లాస్టిక్‌ను నిషేధించాలంటూ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ర్యాలీగా తిరుగుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. మనుషులతో పాటు, జంతుజాలానికి ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా సంక్రమిస్తున్న రోగాలు, వ్యాధుల గూర్చి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, ఎన్ఎస్ఎస్ పీఓ కురుమయ్య, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

సుస్థిర వ్యవసాయంపై అవగాహన



పెద్దకొత్తపల్లి: మండలంలోని ముష్టిపల్లిలో అడవితల్లి ఉత్పత్తిదారుల సంస్థ రెండో సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రైతు వేదికలో సుస్థిర వ్యవసాయంపై అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. అడవితల్లి కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి చంద్రకల్, ముష్టిపల్లి గ్రామాల రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ లింగస్వామి మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పంటల సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాల్‌నర్సింహ, బంగారమ్మ, కురుమయ్య, ఎంపీటీసీలు, ఖాజా, ఇందిర, రైతులు ఉదయ్‌కుమార్, సుగుణాకర్‌రెడ్డి, జ్ఞానయ్య, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



అచ్చంపేట రూరల్: కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ నాయకుడు బండి సంజయ్‌కుమార్ ఇంటిపై పాకిస్తాన్ జెండాలతో దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు రంగినేని రవీందర్, భరత్‌వారి, చందులాల్ చౌహాన్ డిమాండ్ చేశారు. ఈ దాడికి నిరసనగా శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమాచారి, శివచంద్ర, శివాజీ, నరేష్, వెంకటేష్, బాలకోటి పాల్గొన్నారు.

ఆహారాన్ని వృథా చేయొద్దు



అచ్చంపేట రూరల్: ఆహారాన్ని వృథా చేయొద్దని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతాహీసేవా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఆహారం వృథా చేయవద్దు' అనే వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. అంతకుముందు పట్టణానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ శైలేంద్రకుమార్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరిరాజు, మేనేజర్ అనిత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు మనోహర్‌ప్రసాద్, శ్రీనివాసులు, రమేష్‌రావు, రమేష్‌యాదవ్, నాయకులు అమీనొద్దీన్ పాల్గొన్నారు.

పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన మెస్‌చార్జీలను తక్షణమే అమలు చేయాలని, ఫీరీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రూ.5వేల కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, రవి, కార్తీక్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

నేడు కుట్టుమిషన్ల పంపిణీ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శనివారం మైనార్టీ కార్పొరేషన్ నుంచి మంజూరైన కుట్టు మిషన్లను ముస్లిం మహిళలకు ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు పంపిణీ చేస్తారని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కమిషనర్ శ్రీహరిరాజు, ముస్లిం మైనార్టీ నాయకుడు అమినోద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులందరూ హాజరుకావాలని వారు కోరారు.

ప్రధాని మోదీ సభను విజయవంతం చేద్దాం



కల్వకుర్తిరూరల్: మహబూబ్‌నగర్‌లో నిర్వహించే ప్రధాని మోదీ సభను విజయవంతం చేద్దామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 1వ తేదీ సభ ఉంటుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు యువకులు, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, శేఖర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, శ్రీధర్, బాబిదేవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు



పెద్దకొత్తపల్లి: చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి రమేష్ అన్నారు. శుక్రవార మండల కేంద్రంలో ఆయన రాగిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రాగులు, కొర్రలు, అరికెలు, అండుకొర్రలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. 90 రోజులలోనే పంటలు చేతికి వస్తాయని, తక్కువ నీటితో సాగు చేయొచ్చని వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ ముజీబ్, రైతులు యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మాల పోచమ్మ బోనాలు



పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోలులో శుక్రవారం అంబేడ్కర్ కాలనీవాసులు మాల పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నైవేద్యం సమర్పించి నైవేద్యం సమర్పించారు. ప్రతి సంవత్సరం మాల పున్నమి రోజు అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆలవాయితీ అని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఉచిత కరెంట్ ఇవ్వాలని ధర్నా

కల్వకుర్తి రూరల్: దళితకుటుంబాలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కులవివక్ష వ్యతిరేఖ పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని తీసుకొచ్చిన జీఓ నెంబర్ 342ను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, మొగులయ్య, వెంకటయ్య, లక్ష్మమ్మ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.
తెలకపల్లి: దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఏఈ మీన్సస్‌తేజకు వినతిపత్రం అందజేశారు. వెంకటయ్య, వెంకట్, చంద్రమ్మ, లక్ష్మమ్మ, కొండయ్య, వంగూరు లక్ష్మమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉందాం

వెల్దండ: వచ్చే ఎన్నికల్లో పార్టీ నుంచి ఎవరు బరిలో ఉన్న వారికి మద్దతు నివ్వాలని కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయంలో పూర్వపు మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉందామన్నారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయాలని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిపై కార్యకర్తుల ఒత్తిడి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళి

ఉప్పునుంతల: మండల కేంద్రంలో పీఏసీఎస్‌లో నిర్వహించిన మహజన సభలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, హరితవిప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు శుక్రవారం పాలకవర్గం సభ్యులు నివాళులర్పించారు. వరి, గోధుమ పంటల్లో ఎన్నో మేలురకం విత్తనాలను కనుగొని దేశంలో ఆహార ఉత్పత్తుల కొరత లేకుండ చేసిన స్వామినాథన్ సేవలు రైతులు ఎప్పటికీ మరిచిపోరారని కొనియాడారు. అనంతరం జరిగిన మహాజన సభలో ఏప్రిల్ 1వ తేది 2023 నుంచి సెప్టెంబర్ 28వ తేది 2023 వరకు జమ,ఖర్చుల పట్టిక ఆమోదం, అదేవిధంగా ఆగస్టు 1వ తేది 2023 నుంచి మార్చి 31వ తేది 2024 వరకు అంచనా బడ్జెట్ ఆమోదం, కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నమూనా బైలా సవరణను ఆమోదించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఉపాధ్యక్షుడు గంట కుర్మయ్య, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, నారన్‌రెడ్డి, సాయిబాబు, శ్రీనివాసులు తదితరులు, పీఏసీఎస్ సీఈఓ రవీందర్‌రావు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పాలకవర్గ సభ్యులు

వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కొల్లాపూర్ రూరల్: వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఎల్లూరు, చుకాయపల్లి, కుడికిల్ల, గ్రామాలలో సాగు చేసిన వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట 40–60 రోజులలో పిలక, పొట్ట పోసుకునే దశలో ఉందన్నారు. ప్రస్తుతం పంటకి కాండం తొలుచు పురుగు, ఆకు ముడత పురుగు, తాటాకు పురుగు, బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు, వేరుకుళ్ళు తెగులు సోకిందన్నారు. వీటి నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు, ప్లాంటోమైసిన్ 200 మిల్లి లీటర్లు ప్రోపికొనజాల్ 200 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకొని పంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఏఈఓ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

అగ్రకుల మహిళా బిల్లును రద్దు చేయాలి



అచ్చంపేట రూరల్: ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదించిన అగ్రకుల మహిళా బిల్లును రద్దు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహారాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మహిళా బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీల ఉప కోటా కేటాయించకపోవడంతో అగ్రకుల మహిళలకే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, కవిరాం, రవి, భాస్కర్, కుర్మయ్య, పరమేష్, సాయిబాబు, శివ, నరేందర్ పాల్గొన్నారు.

దరఖాస్తుదారుడిపై దాడి సరికాదు

బిజినేపల్లి: ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పదేళ్ల ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా తిమ్మాజీపేట మండలం మారేపల్లిలో అదే గ్రామానికి చెందిన బాలరాజు సమస్యలు విన్నవించేందుకు వస్తే పోలీసులు దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ బహదూర్ ఖండించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పోలీసులు, ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు, వరుణ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవేందర్, బద్దు కిషన్, శేఖర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కోశాధికారిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా భాస్కర్, లక్ష్మీనారాయణను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను పలు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.

ఎస్పీకి ఫిర్యాదు

నాగర్‌కర్నూల్ క్రైం: ఇంటి స్థలంతో పాటు రోడ్డు ఆక్రమించారిని ఎస్పీమనోహర్‌కు తెలకపల్లి మండలంలోని కార్వంగకు చెందిన నిజాముద్దీన్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఓ కానిస్టేబుల్ దౌర్జన్యంగా ఇంటి స్థలంలో సంపు నిర్మాణం చేపడుతున్నాడని పేర్కొన్నాడు. మరో వ్యక్తి రోడ్డు ఆక్రమించి ప్రహరీని నిర్మిస్తున్నాడని వివరించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆకస్మిక సందర్శన

తాడూరు: మండలంలోని ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం సెక్టోరియల్ అధికారులు మురళీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పేషియల్‌రికగ్నిజేషన్ సిస్టమ్ మన ఊరు మన బడి పనులు, విద్యాభివృద్ధికి సంబంధించిన లక్ష్యాల అమలు వంటివాటిని ఆయా పాఠశాలల హెచ్ఎంలను అడిగి తెలుసుకున్నారు. నూరోద్దీన్, సెర్పోద్దీన్, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ద్వార రైతులు పొందిన రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలను పొందాలని సింగిల్‌విండో అధ్యక్షుడు బి శ్రీనివాస్‌రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆర్థిక వార్షిక ప్రణాళిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో సింగిల్‌విండో కార్యాలయం ద్వారా ఎరువులు, రసాయనిక మందులు, సబ్సిడీపై నాణ్యమైన రసాయనిక ఎరువులను సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగయ్య, కార్యదర్శులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

కార్యకర్తల అభిప్రాయం మేరకే టికెట్ల కేటాయింపు

కల్వకుర్తి టౌన్: కార్యకర్తల అభిప్రాయం మేరకే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ల కేటాయించాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సర్వేల ఆధారంగా, ప్రజాసేవలో ఉన్న నాయకులను ఎంపిక చేయాలని కోరారు. తొందరపాట నిర్ణయాలు తీసుకుంటే కార్యకర్తలు ఆందోళన చెందుతారని పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కందనూలు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల ట్రైనీ నోడల్ అధికారి నర్సింగరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో పీఎస్టీ, ఎస్ఎస్టీ, పీఎస్టి, తదితర టీంలకు శాసనసభ ఎన్నికల నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియామాలు ఉల్లంఘించిన అధికారులు, రాజకీయ పార్టీలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఈడీఎం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు

తెలకపల్లి: మండలంలోని లక్నారం ఆంజనేయ దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సర్వేశ్వరాచారి, వెంకటేశ్వర్లు, రాజులు, సుదర్శన్, భక్తులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థికసాయం

అచ్చంపేట రూరల్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ మెకానిక్ తిరుపతి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. చికిత్స ఖర్చుల కోసం తోటి మెకానిక్‌లు రూ.40వేలు పోగు చేశారు. ఈ మేరకు శుక్రవారం మిత్రుడికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బైక్ మెకానిక్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు మధునాగుల రమేష్, హుస్సేన్, అంజి, శ్రీశైలం, ఖాసీం పాల్గొన్నారు.